నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

ఉచిత అంబులెన్స్ సర్వీసు ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మారుమూల మండలమైన బెజ్జూరు మండల ప్రజల సౌకర్యార్థం కాగజ్‌నగర్ పట్టణంలోని షణ్ముఖ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత అంబులెన్స్ సదుపాయాన్ని కల్పించింది. శనివారం ఈ అంబులెన్స్‌ను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ బెజ్జూరు మండలవాసులు అనారోగ్యానికి గురైన సమయంలో కాగజ్‌నగర్‌కు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి కోసం ఈ ఉచిత అంబులెన్స్ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని మండలవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

తమ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు కమిషనర్ అంజయ్యకు సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు ఈ శంకర్, కార్యదర్శి జి సంజీవ్, ఉపాధ్యక్షులు శంకరమ్మ, మల్లేష్, రమేష్, కమిటీ సభ్యులు జి తిరుపతి, సత్తయ్య, ఎ బాపు, ఎ కుమార్, జె సాగర్, రాజేష్ పాల్గొన్నారు.



బీజేపీలోనే ఉంటా : సోయం బాపురావు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



తాను కాంగ్రెస్ చేరడం లేదని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఎంపీ సోయం బాపురావ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో బిజెపి బలాన్ని తట్టుకోలేక బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో తనపై అవస్తవాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి కార్యాచరణ తన దృష్టిలో ఏమీ లేదని అన్నారు. జిల్లా ప్రజల కల నెరవెర్చే పనిలో అనునిత్యం పరితపిస్తునే ఉన్నానన్నారు. జిల్లాకు రైలు మార్గం, ఇతర అభివృద్ధి పనుల కొరకు రెండు నెలలుగా ఎక్కువ రోజులు దేశ రాజధాని ఢిల్లీలో ఉన్నానన్నారు. అలాగే త్వరలో జరిగే నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో నరేంద్ర మోదీ బహిరంగ సభను ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాయల్ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో బిజెపి బలంగా ఉన్న కారణంగా బిజెపి శ్రేణులను అయోమయానికి గురి చేసే దిశగా కొన్ని దుష్ట శక్తులు కొద్ది రోజులుగా ప్రయత్నిస్తున్నాయన్నారు. సోయం బాపురావు నాయకత్వంలో ఆదిలాబాద్ పార్లమెంట్‌లో 7 అసెంబ్లీ స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో సంక్షేమ హాస్టల్లో పరిస్థితి అధ్వానంగా ఉందని, సొంత భవనాలు లేక విద్యార్థులు పడుతున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడ భీమేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేశామని గొప్పగా చెబుతుందని, అయితే సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన గాలికి వదిలేసిందన్నారు. జిల్లాలో కొన్నింటికి మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని తెలిపారు. వీటిలో అనేకమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని అసౌకర్యాల మధ్య కుంగిపోతున్నారన్నారు. కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ ప్రభుత్వ కళాశాలలో చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు కేవలం రెండు బాలుర హాస్టళ్లు మాత్రమే ఉండడంతో సీట్లు అందుబాటులో లేక విద్యార్థులు తిరిగి వెళ్లిపోతున్నారన్నారు. రెండు కూడా అరకొర వసతుల్లోనే కొనసాగుతున్నాయన్నారు. వెంటనే శాశ్వత ప్రాతిపదికన భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుని హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని, లేనట్లయితే రానున్న రోజుల్లో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె. జాఫర్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సాయికుమార్, జిల్లా కమిటీ సభ్యులు రామచందర్, జిల్లా నాయకులు అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థులు చిన్నతనం నుంచి క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థులు చిన్నతనం నుంచి క్రీడల్లో రాణించడానికి కృషి చేయాలని డిఎస్పి ఉమేందర్ అన్నారు. శనివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్ 17, 14 బాలబాలికల చెస్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థులు తమ వయసుకు మించిన వారితో స్నేహాలు చేస్తూ చెడు అలవాట్లవైపు పయనిస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ వయసు వారితో స్నేహం చేస్తూ మంచి అలవాట్లు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. అనంతరం సుమారు 20 పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు చెస్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రెటరీ కాంతారావు, పెటా కార్యదర్శి స్వామి, హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి హరిచరణ్, రెజ్లింగ్ సంఘం కార్యదర్శి నాందేవ్, పోటీల నిర్వాహకుడు సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు నవీన్, వ్యాయామ ఉపాధ్యాయులు గణేష్, మజార్, అరుణ పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన ఎండిఎం కార్మికుల సమ్మె

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న సమ్మె శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు వీరు సమ్మె చేపడుతున్న విషయం తెల్సిందే. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెరిగిన వేతనాల బడ్జెట్ విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలనే తదితర డిమాండ్లతో వీరు సమ్మె కొనసాగిస్తున్నారు.

16 మందికి కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల నిర్వహించిన కంటి పరీక్షా శిబిరంలో 16 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించగా వారిని శనివారం బెల్లంపల్లికి తరలించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి ఆపరేషన్లు చేయించనున్నామని, ప్రతీ వారం తమ ఆసుపత్రిలో నిర్వహించే ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో శనివారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుండే ముస్లిం సోదరులు అన్ని వార్డుల నుండి ర్యాలీగా బయల్దేరారు. పలు మజీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మజ్జిగ, మంచినీటి ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు చేయగా, జెడ్పీ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణ వీటిని ముస్లిం సోదరులకు అందించారు. స్థానిక గ్రంథాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్ ముస్లిం సోదరులకు మంచినీటి బాటిళ్లు, పండ్లు పంపిణీ చేశారు.

అసంతృప్తుల వైపు పార్టీల చూపులు

- ఊపందుకున్న ఫిరాయింపులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఎన్నికల షెడ్యూలు రాకముందే సిర్పూరు (టి) నియోజకవర్గంలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. వివిధ పార్టీలలో ఉన్న అసంతృప్తుల వైపు ఇతర పార్టీలు దృష్టి సారిస్తున్నాయి. వారిలో ఉన్న అసంతృప్తిని గ్రహించిన ఇతర పార్టీలు వారిని మచ్చిక చేసుకుంటూ తమ తమ పార్టీలలో చేర్చుకుంటున్నారు. ఇది రోజు రోజుకు పెరుగుతుండడంతో నియోజకవర్గంలో ఎవరు, ఎపుడు పార్టీ మారుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారపార్టీకి ఇది పెద్ద తలనొప్పిగా మారుతోంది.

సిర్పూరు (టి) నియోజకవర్గంలో రాజకీయాలు రోజు రోజుకు మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులలో నియోజకవర్గంలోని ఏడు మండలాలలో కూడా అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులే అధికంగా ఉన్నారు. ఏ ప్రజా ప్రతినిధికి ఎంత ఓటు బ్యాంకు ఉన్నదనేది పక్కన పెడితే అధికారపార్టీ ప్రజాప్రతినిధి కదా పార్టీలో చేర్చుకుంటే పార్టీ ఊపందుకుంటుందనే భావన ఉంది. అందుకే అన్ని పార్టీలు అధికారపార్టీలోని అసంతృప్తులకే గాలం వేస్తున్నారు. అధికారపార్టీలో అసంతృప్తితో ఉన్న ప్రజాప్రతినిధులు ఇప్పటికే బీజేపీ, బీఎస్‌పీ పార్టీల వైపు దృష్టి సారిస్తున్నారు. చింతలమానెపల్లి మండలం ఖర్జెల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ డోకె రాజన్న, చింతలమానెపల్లి బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు నీలాగౌడ్‌లు ఇప్పటికే బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీఎస్‌పీలో చేరారు. సిర్పూరు (టి) జెడ్పీటీసీ నీరటి రేఖ-సత్యనారాయణ దంపతులు ఇటీవలే బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. కాగజ్‌నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్ కాంగ్రెస్ నుండి బీఎస్‌పీలో చేరగా, మాజీ మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. వీరే కాకుండా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రతి రోజు వివిధ పార్టీలలో చేరుతున్నారు.



శుక్రవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన సిర్పూర్(టి) జడ్పీటీసీ

ఎన్నికల షెడ్యూలు వస్తే ఫిరాయింపులు అధికం

ఎన్నికల షెడ్యూలు వస్తే పార్టీ ఫిరాయింపులు ఇంకా అధికమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయనే చర్చ నియోజకవర్గంలో సాగుతోంది. ముఖ్యంగా అధికారపార్టీ నుండి ఈ ఫిరాయింపులు ఎక్కువగా ఉంటాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇటు బీఎస్‌పీ, అటు బీజేపీ నాయకులు ఇప్పటికే అధికారపార్టీలోని అసంతృప్తులను కలిసి పార్టీలో సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. షెడ్యూలు వచ్చిన తర్వాత తాము పార్టీ మారుతామని, అప్పటి వరకు తాము నిర్ణయం తీసుకోలేమని అసంతృప్తులు చెప్పినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని రెండు మండలాలకు చెందిన జెడ్పీటీసీలు ఇప్పటికే అధికారపార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పొసగకపోవడంతోనే వీరు కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు వినిపిస్తోంది. ఈ ఇద్దరు జెడ్పీటీసీలను కూడా ప్రతిపక్ష పార్టీల నాయకులు కలిసి తమ పార్టీలోకి ఆహ్వానించినట్లు సమాచారం. వీరే కాకుండా ప్రతీ మండలంలోని సర్పంచ్‌లు కూడా కొంతమంది అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

ఆశా వర్కర్ల మానవహారం



నిర్మల్‌లో ఆశాల మానవహారం

నవతెలంగాణ-నిర్మల్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు బానోత్ సుజాత మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. పని భారం తగ్గించి అధికారుల ఒత్తిడి తగ్గించాలన్నారు. వెట్టి చాకిరి పనులు చేయించకూడదన్నారు. ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి రామలక్ష్మి, రాధ, భార్గవి, సుధ, సంగీత, అనురాధ, మంగ, లక్ష్మి, ఇంద్రజ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఆశా కార్యకర్తలు మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. సమ్మె శిబిరం నుండి కుమురం భీమ్ చౌక్ వరకు ర్యాలీగా తరలివెళ్లి మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ ఆశా వర్కర్లు గతంలో 106 రోజుల సమ్మె చేసిన చరిత్ర ఉన్నదని, కానీ ప్రభుత్వం వీరి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డు ఇవ్వాలని అనేక డిమాండ్లతో కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సుజాత, నాయకులు స్వప్న, లక్ష్మి, ప్రేమలత, మాధవి, పద్మ, సునీత పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం ఆశ వర్కర్లు కాగజ్‌నగర్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలనే డిమాండ్‌లతో ఆశ వర్కర్లు ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. వెంటనే వీరి సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరం పద్మ, నాయకులు జరీనా, పంచశీల, భాగ్య, సురేఖ, హారతి మండల్, గౌరుబాయి, లక్ష్మి పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం దిలావర్‌పూర్, నర్సాపూర్(జి) మండలాల ఆశా కార్యకర్తలు నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎస్సై యాసిత్ అరాఫత్ చేరుకొని రాస్తారోకో విరమింపజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు తిరుమల, విజయ, గంగామణి, రాజమణి, లావణ్య పాల్గొన్నారు.

లోకేశ్వరం : సమ్మెలో భాగంగా శనివారం 6వ రోజు ఆశాలు మండల కేంద్రలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాడుతాం అంటూ నినాదాలు చేశారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దతు

ఆశాలకు టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిజేఎస్ నాయకులు పల్లపు తులసీరామ్, మండల అధ్యక్షులు మీనాజ్, భైంసా టౌన్ నాయకులు లతీఫ్, అలీంఖాన్, మండల నాయకులు సలీం పాల్గొన్నారు.





ఆదిలాబాద్, కాగజ్‌నగర్‌లో మానవహారాలు

అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ అధ్యక్షతన సమ్మె పోరాటాల సభ నిర్వహించారు. ఈ సభలో ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాధురి రాజన్ క్షీరాసాగర్ మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులు 20 రోజుల నుండి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చూసీచూడనట్టు, మొండిగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇది ప్రజాస్వామ్యం కాదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్వరాష్ట్ర పోరాటంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను అంగన్వాడీ ఉద్యోగులు అడుగుతుంటే వినబడనట్టు కనబడనట్టు వ్యవరించడం ఏంటని ప్రశ్నించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతనైతే సమ్మె చేస్తున్న కార్మికులను జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులను పిలిచి చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్, అంగన్వాడీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వర్, పద్మ, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కల్లూరి చందన, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సిర్ర దేవేందర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్ పాల్గొన్నారు.

రోడ్లపై పొర్లు దండాలతో అంగన్వాడీల నిరసన

- 20వ రోజుకు చేరుకున్న సమ్మె



కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల పొర్లు దండాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంగన్వాడీల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్వాడీ ఉద్యోగులు పొర్లుదండాలు పెడుతూ నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట రహదారిపై పొర్లు దండాలు పెడుతూ తమను రెగ్యులర్ చేయాలంటూ నినదించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆశన్న మాట్లాడుతూ అంగన్వాడీలు 20 రోజుల నుండి కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, చాలీచాలని వేతనాలతో అంగన్వాడీలు కుటుంబాన్ని నడుపుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు మధునిక, పార్వతి, సుజాత, కవిత, ప్రియాంక, కళావతి, బొజ్జమ్మ, గంగామణి, జంగుబాయి, గంగమ్మ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : అంగన్‌వాడీలు తమ డిమాండ్ల పరిష్కారానికి శనివారం పొర్లు దండాలతో నిరసన తెలిపారు. రోజుకో విధంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అంగన్‌వాడీ నాయకులు సుభద్ర, అర్జునే, ఖుషీవర్త పేర్కొన్నారు. వెంటనే దిగి వచ్చి తమ డిమాండ్ల పరిష్కారం కోసం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. నిరసనలో హెచ్.సుభద్ర, కమల, ఆత్రం నీలాబాయి పాల్గొన్నారు.

బెల్లంపల్లి చౌరస్తాలో పూలే విగ్రహాన్నే ప్రతిష్టించాలి

- మున్సిపల్ కౌన్సిల్‌కు బీసీ సంఘాల వినతిపత్రం



వినతిపత్రం అందజేస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

నవతెలంగాణ-హాజీపూర్

మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మ పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని బీసీ ఐక్యవేదిక జిల్లా నాయకులు మున్సిపల్ ఛైర్మెన్‌కు, కౌన్సిలర్లకు విన్నవించారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో వారిని కలిసి వినతిపత్రం అందజేశారు. మంచిర్యాలలోని బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ప్రజలు 15 సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల డిమాండ్‌ని పక్కన పెట్టి ఆర్మీ విగ్రహాల ప్రస్తావన తీసుకురావడం సమంజసం కాదని తెలిపారు. ఆర్మీని అందరూ గౌరవిస్తారని, అయితే మహాత్మా పూలే ఆర్మీ కంటే కూడా గొప్పవాడన్న వాస్తవాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. దేశంలో ఆర్మీ ఏర్పడక ముందే, దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ముందే దేశ ప్రజల నిజమైన స్వాతంత్ర్యం కోసం పూలే ఉద్యమించాడని తెలిపారు. ఆర్మీ జవానులు సైతం సెల్యూట్ చేసే దైవసమానుడు పూలే అని తెలిపారు. బడుగు వర్గాల విద్య కోసం 150 ఏళ్ల క్రితం మహాత్మ పూలే ఉద్యమించి ఉండకపోతే నేడు చదువు నేర్చుకోవడం, ఉన్నత పదవులు పొందడం సాధ్యమయ్యేది కాదని తెలిపారు. బెల్లంపల్లి చౌరస్తాలో వేరే విగ్రహాలు పెడితే మంచిర్యాల ప్రజల అభీష్టానికి వ్యతిరేకమే అవుతుందని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలేను సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు గౌరవిస్తారని వినతి పత్రంలో పేర్కొన్నారు. మహాత్మా పూలే విగ్రహాన్ని ప్రతిష్టించడంతో పాటు ఆ ప్రాంతాన్ని పూలే చౌరస్తాగా నామకరణం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక కన్వీనర్ ఒడ్డెపల్లి మనోహర్, సీనియర్ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, కర్రె లచ్చన్న, సమ్ము రాజన్న, మాడిశెట్టి సత్యనారాయణ, విశ్వం, కాత్రోజి సృజన్ కుమార్, వెంకటసాయి వివిధ బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి రెండో జాబితా విడుదల

కాగజ్‌నగర్ : జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించిన ప్రవేశపరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థుల రెండో జాబితాను శనివారం విద్యాలయం ప్రిన్సిపల్ బి చక్రపాణి విడుదల చేశారు. విద్యాలయంలో ఖాళీగా ఉన్న 80 సీట్ల భర్తీ కోసం ఈ ఏడాది ఏప్రిల్ 29న ప్రవేశపరీక్ష నిర్వహించగా, గతంలోనే 78 సీట్లకు ఫలితాలు ప్రకటించారు. ఇందులో 67 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. మిగిలిన 13 సీట్లలో పది మందితో కూడిన రెండో జాబితాను విడుదల చేశారు. అర్హత పొందిన విద్యార్థుల ప్రవేశాలను అక్టోబర్ పదో తేదీలోపు పూర్తి చేయనున్నట్లు ప్రిన్సిపల్ బి చక్రపాణి తెలిపారు. మిగిలిన మూడు సీట్ల బ్లాక్‌లలో తేడాలు ఉన్న కారణంగా పున:పరిశీలన కోసం నవోదయ విద్యాలయ సమితి ప్రాంతీయ కార్యాలయానికి పంపించినట్లు తెలిపారు.

ఎంపికైన విద్యార్థుల హాల్‌టిక్కెట్ల నెంబర్లు

ఓపెన్ ఎస్సీ కోటా		
1. జి 3407636	2. జి 3412286	
ఓపెన్ వికలాంగుల కోటా		
1. జె 3408277	2. బి 3408973	
రూరల్ ఓపెన్ కోటా		
1. ఐ 3409104	2. ఎం 3409249	3. ఐ 3412642
రూరల్ బీసీ కోటా		
1. ఎన్ 3410216		
రూరల్ ఎస్టీ కోటా		
1. ఎల్ 3408248	2. ఎల్ 341298	

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన పొన్కల్ మండల వాసులు

నవతెలంగాణ-నిర్మల్



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని శనివారం నూతన మండల పొన్కల్ వాసులు కలిశారు. పొన్కల్ మండల సాధనకు కృషి చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మంత్రి వల్లే మండలం సాధ్యమైందని జేఏసీ నాయకులు అన్నారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, మామడ రైతుబంధు అధ్యక్షులు కాలగిరి గంగారెడ్డి, మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లా లింగారెడ్డి, పొన్కల్ సర్పంచ్ భూమేశ్వర్, మండల సాధన జేఏసీ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఇప్ప గంగారెడ్డి, ఎంపీటీసీ బొజ్జ రాధ గంగాధర్, వివిధ గ్రామాల సర్పంచులు, జేఏసీ నాయకులు ఉన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో ప్రిన్సిపాల్ పి.భరద్వాజ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతాహి సేవ ప్రచారంలో భాగంగా కళాశాలలో స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమ నిర్వహణతో పాటు వ్యాసరచన, స్లోగన్ రైటింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విభాగాల అధిపతులు రాజ్‌కుమార్, వీరస్వామి, రాజన్న, సుజయ్, అనిల్ కుమార్ చౌహాన్, అధ్యాపకులు విజయలక్ష్మి, శ్రీనివాస్, రవికుమార్, నీల్‌కమల్, సురేష్, రామేశ్వర్‌రెడ్డి, యశశ్రీ, క్రాంతికుమార్, జ్యోత్స్నరాణి, హేమలత, సంగీత పాల్గొన్నారు.

కొమురం భీమ్ చౌక్‌లో కార్మికుల మానవహారం



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం పట్టణంలో నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె శనివారంతో మూడో రోజు చేరుకోగా కొమురం భీమ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ మనహారంగా ఏర్పడి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న మాట్లాడుతూ.. భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమ్మె



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో పనిచేస్తున్న ఈ-పంచాయతీ ఆపరేటర్లు సమ్మెబాట పట్టారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు జూనియర్ అసిస్టెంట్‌లకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సమ్మెకు దిగారు. శనివారంతో సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ మహిళ ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా కల్పించి, ఆరోగ్య భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులలో ఎవరైన మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులను తమకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-సారంగాపూర్

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14,17 జిల్లా స్థాయి క్యారమ్, చెస్ క్రీడలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలను నిత్య జీవితంలో భాగంగా అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాజ్‌మహమ్మద్, గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఎంపీటీసీ పద్మ వీరయ్య, నాయకులు శంకర్, నారాయణరెడ్డి, ముత్యం, ఎస్జీఎఫ్ సెక్రెటరీ రమణరావు, ప్రధానోపాధ్యాయులు విజయ, పిఈటిలు శ్రీనివాస్, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ -ముధోల్

మండలంలోని చించాల గ్రామాన్ని శనివారం అడిషనల్ కలెక్టర్ కిశోర్ కుమార్ తనిఖీ చేశారు. గ్రామంలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్, ఇంకుడు గుంతలు, మురికి కాలువలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు వివరాలను పంచాయతీ కార్యదర్శి అమితను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎంపిడిఓ సురేష్ బాబు ఉన్నారు.

జోహర్పూర్ జీపీకి డీఎల్‌పీఓ అభినందనలు

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని జోహార్పూర్ గ్రామ పంచాయతీని డీఎల్‌పీఓ శివకృష్ణ శనివారం సందర్శించారు. గ్రామంచాయతీకి చెందిన అన్ని రకాల రిజిస్టర్‌లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనుల గురించి తెలుసుకున్నారు. ప్రతిరోజు నిర్విరామంగా ట్రాక్టర్‌తో ఇంటిటికి చెత్త సేకరణ చేస్తున్నందుకు పారిశుధ్య కార్మికులను అభినందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పరిశీలించి సంతృప్తి చెందారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రవ్వ దిగంబర్, ఉప సర్పంచ్ భోజన్న, సెక్రెటరీ సృజన, కారోబారి నర్సయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తొమ్మిదేండ్లలో చేసింది శూన్యం


నవతెలంగాణ- నిర్మల్



బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప గడచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు విమర్శించారు. శనివారం తన నివాసంలో సోన్ మండలం గాంధీనగర్ గ్రామస్తులు పీఏసీఎస్ డైరెక్టర్ మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సీఎం కేసీఆర్ డ్రామాలు ఆడుతూ కొత్త పథకాలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనని తెలంగాణ సమాజానికి పూర్తిగా అర్థమైందని, వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఇందిరమ్మ రాజ్యంతో ప్రజలకు సుపరిపాలన అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు జిల్లాకు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ రాక

- ప్రజల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగానే మేనిఫెస్టో
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుజాత, పక్కన సంజీవ్‌రెడ్డి తదితరులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగానే మేనిఫెస్టో తయారు చేసేందుకు మేనిఫెస్టో కమిటీ సభ్యులు ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేనిఫెస్టో కమిటీ సభ్యురాలు గండ్రత్ సుజాత అన్నారు. శనివారం దివంగత మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అక్టోబర్ 2 సోమవారం ఉదయం 11గంటలకు జిల్లాకు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబుతో పాటు కమిటీ సభ్యులు రానున్నారని తెలిపారు. ఆదిలాబాద్‌లోని అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు వివిధ సంఘాల నాయకులతో చర్చిస్తారని తెలిపారు. చిలుకూరి లక్ష్మీ గార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని వారి అభిప్రాయాలను కమిటీ సభ్యులకు తెలియజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను చేపట్టేందుకే మేనిఫెస్టో కమిటీ సభ్యులు నేరుగా ప్రజలను కలవడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మాజీ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అంబకంటి అశోక్, పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, సొసైటీ డైరెక్టర్ సంజయ్, ఉప సర్పంచ్ మల్లయ్య, మాజీ ఎంపిటిసి ఆరె పోచ్చన్న, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, కన్న ప్రభాకర్‌రెడ్డి, బీసీ సెల్ జైనథ్ మండల అధ్యక్షుడు పిడుగు స్వామి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాందేవ్, ఆదిలాబాద్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ్, దండు మధుకర్, తుడుం వినోద్ ఉన్నారు.

4న నిర్మల్‌కు కేటీఆర్ రాక

- రూ.1157కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-నిర్మల్

పురపాలక, పట్టణ అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అక్టోబరు 4న జిల్లాలో పర్యటించనున్నారు. నిర్మల్ నియోజకవర్గంలో కేటీఆర్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం వెల్లడించారు. కేటీఆర్ జిల్లా పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన తర్వాత నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మధ్యాహ్నం 12 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రూ.714 కోట్ల వ్యయంతో చేపట్టిన శ్రీ లక్ష్మినర్సింహా స్వామి ఎత్తిపోతల పథకాన్ని (27 ప్యాకేజ్) ప్రారంభిస్తారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా రూ. 23.91 కోట్ల వ్యయంతో నిర్మల్ పట్టణంలో ఇంటింటికి నల్లా నీటి సరఫరాను ప్రారంభిస్తారు. సోన్ మండలం పాత పోచంపహాడ్ గ్రామంలో 40 ఎకరాల విస్తీర్ణంలో రూ.250కోట్ల వ్యయంతో ఆయిల్ పామ్ ప్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. నిర్మల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ స్థలంలో 2.30 ఎకరాల విస్తీర్ణంలో రూ.10.15కోట్ల వ్యయంతో అధునాతన హంగులతో నిర్మించనున్న సమీకృత మార్కెట్‌కు శంకుస్థాపన చేస్తారు. పట్టణంలో రూ.2కోట్ల టియూఎఫ్ఐడీసీ నిధులతో నిర్మించే దోబీ ఘాట్ పనులకు శంకుస్థాపన, రూ.4 కోట్ల టియూఎఫ్ఐడీసీ నిధులతో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. పట్టణంలో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు అమృత్ పథకంలో భాగంగా రూ.62.50కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారు. రూ.50కోట్ల టియూఎఫ్ఐడీసీ నిధులతో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.25 కోట్ల వ్యయంతో మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.

బాలికపై లైంగికదాడి నిందితులను శిక్షించాలి



నవతెలంగాణ-నిర్మల్

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉజ్జయినిలో అభం శుభం ఎరుగని 12ఏళ్ల బాలికపై మదమెక్కిన మగ మృగాలు లైంగిక దాడి చేసిన ఘటనతో యావత్ భారత్ దిగ్భ్రాంతికి గురైందన్నారు. బాలిక ప్రతి ఇంటి ముందు ఘోషిస్తుంటే పట్టించుకోకుండా సెల్ఫీలు తీయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న బాలికను పట్టించుకోని సమాజం గురించి ఆలోచిస్తేనే అసహ్యం వేస్తోందన్నారు. బాలికకు జరిగిన అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని, నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు సున్నం రమాదేవి, గోదావరి, భాగ్య, సౌందర్య కవిత పాల్గొన్నారు.

మోక్ష కర్ర గణేష్ హుండీ లెక్కింపు

నవతెలంగాణ -లోకేశ్వరం

మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో మొదటిసారిగా ప్రతిష్టించిన మోక్ష కర్ర గణపతి హుండీని శనివారం లెక్కించారు. మొత్తం లక్షా10వేల రూపాయల కానుకలు వచ్చినట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంటారి రమణారెడ్డి, ఎంపిటిసి తోట ఇంద్ర గంగాధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం మంజూరు : ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

నవతెలంగాణ-ముధోల్

భైంసా పట్టణంలో వృద్ధాశ్రమం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వృద్ధాశ్రమం నిర్మాణానికి రూ.50లక్షలు విడుదల చేసిందన్నారు. నిధులు విడుదల చేసినందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, జిల్లా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి, కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ నాయకుడికి రమాదేవి పరామర్శ

నవతెలంగాణ-లోకేశ్వరం

బీజేపీ సీనియర్ నాయకులు రాంచందర్‌రావుకు ఇటీవల మెదడుకి సంబంధించిన శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి శనివారం పరామర్శించారు. సరైన విశ్రాంతి, డాక్టర్ సలహాలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట బిజెపి మండల అధ్యక్షుడు గంగాధర్ ఉన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేట్ పట్టా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రంలో విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాస్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డా.కోమల్ లత పర్యవేక్షణలో 'మొక్కల పెరుగుదల, జొన్న బైకలర్‌లో జీవరసాయన మార్పులపై అనువర్తిత జింక్ ప్రతిస్పందన అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేశారు. ఉత్తరప్రదేశ్‌లో గల ప్రైవేట్ విశ్వవిద్యాలయం గ్లోకల్ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ జగ్రామ్, తోటి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఆఫీసర్ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలోని అల్పసంఖ్యాక వర్గాల నిరుద్యోగులకు ఎస్బీఐ ప్రొహిబిషనరి ఆఫీసర్ పరీక్ష శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాథోడ్ రమేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన అల్పసంఖ్యాక వర్గాల వంద మంది అభ్యర్థులకు 30 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 7లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 0873256087 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

బాధిత కుటుంబానికి శ్రీహరిరావు పరామర్శ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన నల్ల రామ్‌శంకర్‌రెడ్డి తల్లి చిన్న రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం దశదినకర్మ కార్యక్రమం నిర్వహించగా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు హాజరయ్యారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అరెస్టులకు భయపడేది లేదు

నవతెలంగాణ-బోథ్

అరెస్టులు చేసినంత మాత్రన ఉద్యమాన్ని ఆపేది లేదని మధుర లబాన సంఘం జిల్లా అధ్యక్షుడు చవాన్ కైలాస్‌సింగ్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మధుర లబాన సంఘం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు వెళ్తున్న బోథ్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి మధుర లబాన కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని కైలాస్‌సింగ్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో గుర్రాల తండా సర్పంచ్ చవాన్ సకారం, జిల్లా సలహాదారుడు అమర్ సింగ్, గురుజార్ సింగ్, మాజీ ఎంపిటిసి గులాబ్‌సింగ్ ఉన్నారు.

పరిశుభ్రత, పచ్చదనం ప్రాముఖ్యతపై పోటీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పరిశుభ్రత, పచ్చదనం ప్రాముఖ్యత గురించి పట్టణంలోని ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా.జలగం అనిత అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్‌రావు, అధ్యాపకులు ఆర్ శ్రీనివాస్, గోపాల్, నరేష్, చంద్రకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి జాలరు మృతి

నవతెలంగాణ -లోకేశ్వరం

చేపల వేటకు వెళ్లిన జాలరు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రానికి చెందిన మత్స్యకారుడు తోకల చిన్నసాదు(38) ఎప్పటిలాగే భగీరథ చెరువులో చేపల వేటకు వెళ్లాడు. చెరువులో తెప్పపై నుంచి వల విసిరే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో జారి పడిపోయాడు. మృతుడికి భార్య ఇంద్ర, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కుక్కకాటుతో చిన్నారికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-బోథ్



మండలంలోని సాకేర గ్రామానికి చెందిన రాథోడ్ ఇందల్ కుమారుడు రాథోడ్ ధీరజ్‌పై శనివారం కుక్క దాడి చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇంటి ముందు చిన్నారి ఆడుతుండగా ఒక్కసారి కుక్క వచ్చి కరిచింది. దీంతో నెత్తికి, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సహ టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జిల్లాస్థాయి పోంసే, కొరిగి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 30 మంది విద్యార్థులు సబ్ జూనియర్, క్యాడెట్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సహ టైక్వాండో క్లబ్ అధ్యక్షుడు మాస్టర్ విరేశ్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు అక్టోబర్ 1, 2 తేదీల్లో జగిత్యాల జిల్లాలో జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, ఇన్‌చార్జి జెస్సికా వినోద్, పాఠశాల పీటీలు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కోచ్‌లు కే మాధవి, వనిత రాథోడ్, శివకుమార్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆదివాసుల హక్కులు సంరక్షించాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఏజెన్సీలో నివసిస్తున్న ఆదివాసుల హక్కులను సంరక్షించాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వడగావ్, గిన్నెర, కేస్లాపూర్ తదితర రాయి సెంటర్‌ల సార్మేడి, పటేళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, జిఓ నెం.3ను యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కుమురంభీం కాంస్య విగ్రహం ఏర్పాటుకు తీర్మానించారు. దీని కోసం వివిధ రాయిసెంటర్‌ల పరిధిలోని ప్రతి కుటుంబం నుంచి రూ.300 విరాళాన్ని సేకరించాలని చర్చించారు. దీంతో పాటు ప్రతి రాయి సెంటర్ నుంచి ప్రవేశ రుసుము కింద వంద రూపాయలు సేకరించాలని తీర్మానించారు. భీం విగ్రహ ఏర్పాటుకు గిన్నెర, వడగావ్ రాయి సెంటర్‌ల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సార్మేడిలు చిన్ను పటేల్, జుగాదిరావ్, వెంకట్‌రావ్, సిడాం భీంరావ్, కొట్నాక్ బారిక్‌రావ్, గొడం గణేష్, పుర్క బాపురావు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన పాట సీడీ విడుదల



నవతెలంగాణ-నిర్మల్

సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారిణి తిరుమల ఆధ్వర్యంలో కలెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి శనివారం ఓటు వినియోగంపై అవగాహన ఆడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు సాంస్కృతిక కళాకారులతో ప్రత్యేక పాటను రూపొందించడం జరిగిందన్నారు. పాట రచయిత, గానం ఎలిశెట్టి సుదర్శన్, సహకారం కడారి రఘునాథ్, రికార్డింగ్ చెనిగారపు నాగరాజు అందించారని డిపిఆర్ఓ తిరుమల తెలిపారు. అనంతరం కళాకారులను కలెక్టర్ అభినందించారు.

విద్యార్థులకు సందర్శన యాత్ర

నవతెలంగాణ-నిర్మల్

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సందర్శన యాత్రను శనివారం మినీ స్టేడియంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్రలో 45 మంది విద్యార్థులు, 5గురు ఉపాధ్యాయులు ఉన్నారు. బాసర సరస్వతీ దేవి ఆలయం, ట్రిపుల్ ఐటీని సందర్శించనున్నారు. కార్యక్రమంలో డిఇఓ రవీందర్‌రెడ్డి, అధికారులు వినోద్‌కుమార్, నారాయణవర్మ, ప్రిన్సిపాల్ మోహన్, వినోద్ ఉపాధ్యాయులు లీలారాణి, సంజీవ్, రాథోడ్ ప్రేమలత పాల్గొన్నారు.

ప్రతి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని శనివారం డీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాలలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు వేలిముద్రలు వేయాలని నిబంధన పెట్టారని, ఆధార్ అప్డేడ్ లేని వారి వేలిముద్రలు పడడం లేదని తెలిపారు. దీంతో ప్రతి ఒక్కరూ ఆదిలాబాద్ పట్టణ కేంద్రానికి ఆధార్ అప్డేట్ కోసం రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి మండల కేంద్రంలో ఆధార్ అప్డేట్ సెంటర్లను ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ గోస్కురి రాజేందర్, ఎన్ఎస్‌యుఐ మావల మండల అధ్యక్షుడు మర్సకోల గౌతమ్ పాల్గొన్నారు.

వైద్యుల నియామకంతో నాణ్యమైన వైద్య సేవలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ప్రజలకు మరింత వేగంగా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కాంట్రాక్ట్ వైద్యులను నియమించడం జరిగిందని కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. వైద్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన నియామకమైన నలుగురు వైద్యులకు శనివారం తన కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత వేగంగా వైద్య సేవలు అందించేందుకు కాంట్రాక్ట్ పద్ధతిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లను నియమించామన్నారు. పెంచికల్ పేట పీహెచ్‌సీకి డా.అశ్విన్, తిర్యాణి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి డా.లక్ష్మి ప్రసన్న, వాకిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డా.రుద్రాణి, జైనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డా.ఎండి. నిసారుద్దిన్‌లను నియమించామన్నారు. విధులలో సమయపాలన పాటిస్తూ వైద్య సేవల కోసం వచ్చే ప్రజలతో స్నేహభావంగా ఉంటూ చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారం పాల్గొన్నారు.

ఆదివాసులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాబోయే ఎన్నికల్లో ప్రతి పార్టీ ఆదివాసీలకే ఆసిఫాబాద్ టికెట్ కేటాయించాలని ఆదివాసీ భారత్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పెందూర్ రాజేష్ డిమాండ్ చేశారు. మండలంలోని మోవాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని, ప్రతి పార్టీ దానిని గుర్తించి ఆదివాసులకు టికెట్ కేటాయించాలన్నారు. నియోజక వర్గంలో ఆదివాసీలకు కాకుండా ఇతరులకు టికెట్ ఇస్తే ఆదివాసులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా స్థానికంగా ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే వారిని నిరాశకు గురి కాకుండా వారికే టిక్కెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామ్, జలపథీ, లచ్చు, భీంరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్

నవతెలంగాణ-కెరమెరి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ని మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందించారు. మండల విద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది మహేందర్, అశ్వినికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు మాట్లాడుతూ జీఓ 8ప్రకారం వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులను సకాలంలో చెల్లించాలని, కొత్త మెనూను సవరించాలని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ బాధ్యతలను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరదన్నారు. కోడి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. వంటకు అవసరమైన గ్యాస్‌ను సబ్సీడీ పై అందించాలని పేర్కొన్నారు. గుర్తింపు కార్డులు అందజేసి, అక్రమ తొలగింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయవేధింపులు ఆపాలని, వంట పాత్రలను ప్రభుత్వమే సమకూర్చాల న్నారు. వంట చేయు కార్మికులకు ఏకరూప దుస్తులు అందించాలని, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ప్రమాద భీమా, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆధార్ ప్రామాణికంగా రైతులకు కనీస మద్దతు ధర

నవతెలంగాణ-ఆసిఫాబాద్

2023-24 సంవత్సరానికి సీసీఐ ప్రకటించిన పత్తి మద్దతు ధర రూ.7,020 పొందాలంటే రైతులు ఆధార్ తప్పని కావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్ తెలిపారు. ఆధార్ ప్రామాణీకరణ కోసం పత్తి పంట కొనుగోలు కేంద్రంలో కావాల్సిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఏదైనా కారణం చేత వేలిముద్ర విఫలం అయితే, కంటి స్కాన్, ముఖ ప్రమాణీకరణ, ఓ.టీ.పీ. ద్వారా, ఆధార్ కార్డుపై ముద్రించబడిన క్యూఆర్ కోడ్ ద్వారా ఆధార్ ప్రమాణీకరణ అందించవచ్చని తెలిపారు. ఆధార్ ప్రమాణీకరణ జరిగిన తర్వాతనే పత్తి పంట కొనుగోలు ప్రక్రియ మొదలవుతుందని, ఆధార్ ప్రమాణీకరణ జరుగని పక్షంలో పత్తి పంట కొనుగోలు చేయడం జరగదని తెలిపారు. ఆధార్‌తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో సంబంధిత నగదు జమ చేయడం జరుగుతుందని, రైతులు బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలో అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మెను యదావిధంగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగించడం జరుగుతుందని మండల అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఉమాదేవి తెలిపారు. తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు.

దహెగాం : డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె శనివారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వజ్రమ్మ మాట్లాడుతూ గత 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలవకపోవడం దారుణమన్నారు. ఉద్యమాలతో సాధించిన తెలంగాణలో ఉద్యమాన్ని గుర్తించకపోవడం సరికాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు మమత, రూప, లక్ష్మీ, కల్పన, ఈశ్వరి, పద్మ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-రెబ్బెన

పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరంచుకొని శనివారం మండలంలోని నవెగాం గ్రామంలో ఎస్సై డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్‌తో పాటు గ్రామ సర్పంచ్ మాధవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ సూచించారు. మండలంలోని చిర్రకుంటలో అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం వారితో కలిసి గ్రామాల్లో నీటినిలో ఉన్న ప్రాంతాల్లో మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో దోమలు ఎక్కువగా పెరుగుతున్నాయని, నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అనంతరం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పార్వతిబాయ్, దినకర్, ఎంపీటీసీ శంకర్, మెడికల్ అధికారి డాక్టర్ వినోద్, హెల్త్ సూపర్‌వైజర్ ఉత్తమ్, సిబ్బంది లక్ష్మి ప్రసన్న, పరుశురాం పాల్గొన్నారు.

స్వచ్ఛత ఉద్యమం 3.0 నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

- డైరెక్టర్ ప్లానింగ్ ప్రాజెక్టు వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-రెబ్బెన

స్వచ్ఛత ఉద్యమం 3.0 నిర్వహణపై అన్ని ఏరియాల అధికారులతో డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్ శ్రీనివాస్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబర్ రెండు నుంచి 31 వరకు కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. గత పక్షం రోజులుగా గుర్తించిన ప్రదేశాలు, కార్యాలయాల్లో స్వచ్ఛత ఉద్యమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జీఎం ఎస్ సత్యనారాయణ, డీజీఎం సివిల్ సతీష్‌బాబు, ఎన్విరాల్‌మెంట్ అధికారి హరీష్, ఈఈ సివిల్ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా గోలేటి వృత్తి శిక్షణ కేంద్రంలో హెడ్ ఓవర్‌మెన్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన జలపతిరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వృత్తిశిక్షణ కేంద్రం మేనేజర్ విజయ్‌సింగ్ మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పదని, పదవి విరమణ అనంతరం ఆరోగ్యం ఆధ్యాత్మికతమీద దృష్టి సారించి శేష జీవితం సంతృప్తిగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వీటీసీ ట్రైనింగ్ ఆఫీసర్ మేడ రమేష్, ఇన్‌స్పెక్టర్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు, క్లర్కు ఆకుల సత్యనారాయణ, సిబ్బంది పార్వతి, మారుబాయి పాల్గొన్నారు.

మానవహారంతో ఆశా వర్కర్ల నిరసన



ఆసిపాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో మానవహారం నిర్వహించి నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ డిమాండ్‌లు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా వర్కర్లు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ప్రజానేస్తాలని గ్రామీణ, పట్టణ ప్రజల ఆరోగ్యానికి మూల స్తంభాలుగా నిలుస్తున్న ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత, జీవన ప్రమాణాలు కొరబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాల్లో ఆశా వర్కర్ ఓ ఇంటి సభ్యురాలిగా పని చేస్తున్నారని అన్నారు. సురక్షిత ప్రసవం, తల్లిపాల ప్రాధాన్యం, శిశు సంరక్షణ, వివిధ రకాల వ్యాధుల పట్ల చైతన్య పరుస్తూ విధులు నిర్వహిస్తున్నారన్నారు. కొవిడ్ కాలంలోనూ ప్రాణాలను లెక్కచేయకుండా ఆశా వర్కర్లు ఇల్లిల్లూ తిరిగి సర్వేలు చేసిందని, టీకాలు వేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల జీతం పెంచాలని, హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప, యశోద, సుమిత్ర, సురేఖ, రేణుక, శోభ, వాణి, నాగమణి, సుమిత్ర, లక్ష్మి, లలిత పాల్గొన్నారు.

రెబ్బెనలో..



రెబ్బెన : ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించి తమ డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ శనివారం మండలకేంద్రంలో ఆశావర్కర్లు మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని గత వారం రోజుల నుంచి సమ్మె ఎ చేస్తున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ ఓదెలు మానవహారంలో పాల్గొని ఆశావర్కర్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో వనిత, సుకన్య, డి సునీత, వినోద, లలిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

కెరమెరి : మండల కేంద్రంలో ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు హోరెత్తించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్ రావు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చాలిచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కెరమెరిలో..



పొర్లు దండాలతో అంగన్‌వాడీల నిరసన



ఆసిలఫాబాద్‌లో పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ డిమాండ్ల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం 20వ రోజు పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. వారికి మద్దతు తెలిపిన సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం గతంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న వారిని తొలగిస్తామని బెదిరించడం సరైన విధానం కాదన్నారు. ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు వనిత, అంబిక, సూర్యమణి, శోభ, వరలక్ష్మి, రమ, మంజుల, ధనలక్ష్మి, అంజలి పాల్గొన్నారు.

కెరమెరి : సమస్యల పరిష్కరం కోసం అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది. శనివారం 20వ రోజులకు చేరుకోవడంతో మండల కేంద్రంలో బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్ రావు మాట్లాడుతూ గత 20 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి నిరుపేద పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు గుణ సుందరి, సావిత్రి, సవిత పాల్గొన్నారు.

నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమిస్తాం

- బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ డి.రవిప్రసాద్



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాకు సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో అధిగమిస్తామని బెల్లంపల్లి ఏరియా జీఎం డి.రవిప్రసాద్ అన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సెప్టెంబర్ మాసానికి సంబంధించిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. బెల్లంపల్లి ఏరియాలోని గనులు సెప్టెంబర్ మాసంలో రెండు లక్షల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉండగా 145 శాతంతో 2.90 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్టు తెలిపారు. మధ్యమధ్యలో వర్షాలు కురవడం వల్ల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం వాటిల్లిందన్నారు. సింగరేణి ఉద్యోగుల కోసం మెరుగైన వైద్యసేవల కోసం గోలేటి డిస్పెన్సరీలో కొత్తగా ఇద్దరు వైద్యులను నియమించినట్టు ఆయన తెలిపారు. మహిళా వైద్యురాలు కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఉద్యోగులందరు వైద్యసేవలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. డిస్పెన్సరీలో త్వరలోనే వాటర్‌ప్లాంట్లు కూడా మినరల్ వాటర్‌ప్లాంట్‌ను కూడా ఏర్పాటుచేయనున్నట్టు ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు హెల్త్ కార్డుల కోసం డిసెంబర్ 31వ తేదీలోపు అందరు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు తెలియజేశారు. కార్యక్రమంలో డీజీఎం ఐఈడీ ఉజ్వల్‌కుమార్ బెహారా, డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి, కోఆర్డినేటర్ అంజయ్య పాల్గొన్నారు.

క్రీడల్లో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

- నెట్ బాల్ జిల్లా అధ్యక్షుడు అలీ బిన్ అహ్మద్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

క్రీడల్లో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని నెట్ బాల్ జిల్లా అధ్యక్షుడు అలీ బిన్ అహ్మద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి 6వ సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలకు ఎన్నికై బయలుదేరుతున్న జిల్లా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి అక్టోబర్ 2 వరకు బొల్లారం మేడ్చల్‌లో వేరియన్ గ్రామర్ హై స్కూల్‌లో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయని తెలిపారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ సంఘం జిల్లా సెక్రెటరీ బి.తిరుపతి, ఉపాధ్యాయ బృందం రమేష్, సతీష్, సైపుల్లఖాన్, మహేష్, శంకర్, కోచులు హరీష్, యోగి, అర్చనకుమారి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఆదర్శ విద్యార్థులు

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ శనివారం నుంచి రాష్ట్రస్థాయి పోటీలు ఆర్మూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని తెలిపారు. పాఠశాల నుంచి సంజన, సాయిశివమల్లిక, ప్రతిభవిశ్వాస్, దివ్య జ్యోతి, సాయిప్రసాద్, హర్షిత్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, సతీష్, సైపుల్లాఖాన్, మహేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో బదిలీలు చేపట్టాలి

నవతెలంగాణ-దహెగాం

గిరిజన సంక్షేమ పాఠశాలల్లో బదిలీలు, ఉద్యోగున్నతులు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చాపిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కల్వాడ ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్నభోజన విరామం సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా గిరిజన పాఠశాలల్లో బదిలీలు, ఉద్యోగున్నతులు లేక విద్యావ్యవస్థ కుంటుపడుతుందన్నారు. రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాలల్లో పర్యవేక్షణ లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ నాల్గవ తేదీన నిర్వహించే చలో సంక్షేమ భవన్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమానికి అన్ని సంఘాల ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తులసీరాం, మండల కార్యదర్శి రోహిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్



నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 342 ప్రకారం దళిత కుటుంబాలకు 101 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. శనివారం కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో సబ్ ఇంజనీర్ శిరీషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గం దినకర్ మాట్లాడుతూ ధనికులకు, పెట్టుబడిదారులకు, గెజిటెడ్ ఉద్యోగులకు, ధనవంతులకు, వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, ఇల్లు లేని, భూమి లేని నిరుపేదలైన దళిత కుటుంబాలకు 101 యూనిట్ల విద్యుత్ అందించడంలేదని, వెంటనే దళిత కుటుంబాలకు 101 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కుల సర్టిఫికేట్లు అందజేయడం లేదనే సాకుతో విద్యుత్ సబ్సీడీ ఇవ్వడంలేదన్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్ డేటా ప్రకారంగా దళిత కుటుంబాల లిస్టు ఉందని, ప్రతి దళిత కుటుంబానికి ఉచిత విద్యుత్ అందించాలని ఆయన కోరారు. 101 యూనిట్లు దాటిన కుటుంబాలకు వర్తించకుండా జీవో ఉందని, 300 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున విద్యుత్ కార్యాలయాలను ముట్టడించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు చాపిడి బాబాజీ, గజానన్, మహేష్, తిరుపతి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వర్షం కురవడంతో వర్షపు నీరు పాఠశాల మైదానంలో పూర్తిగా నిలిచిపోవడంతో ప్రార్థనలు కూడా చేయడానికి వీలులేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఒక పక్క నాలుగు వరుసల రోడ్డు నిర్మాణంలో భాగంగా పనులు జరగడంతో మురికి కాలువలు నిర్మించకపోవడంతో వర్షపు నీరు మైదానంలోనే నిలిచి ఉంటుంది. అలాగే పాఠశాలలో అదనపు గదులు నిర్మించడంతో అక్కడ తవ్విన మట్టిని అక్కడే ఉంచడంతో నీరు ఎటూ వెళ్లలేక పాఠశాల మైదానంలోనే నిలిచిపోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మురుగు కాలువతో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో మురుగుకాలువ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వాహదురుడికి తృటిలో ప్రమాదం తప్పింది. పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద శనివారం వర్షం పడుతున్న సమయంలో వాసవి మందిర్ వైపు నుండి వస్తున్న వాహనం డ్రైనేజీలో దిగబడింది. వర్షం పడే సమయంలో డ్రైనేజీ నుండి నీరు బయటికి పొంగి రోడ్డుపై ప్రవహించడంతో మురుగు కాలువ కనిపించకుండా పోతున్నాయి. దీనితో వాహన చోదకులకు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి జిల్లా కేంద్రంలోని మురుగు కాలువల వ్యవస్థ సరి చేయాలని కోరుచున్నారు.

ఓటు ప్రాముఖ్యతపై కళాశాలలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన



ఓటు ప్రాముఖ్యతపై స్విప్పు ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతో పాటు విద్యార్థులతో చిన్న నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సతీష్, స్విప్పు ఇన్‌ఛార్జి అధ్యాపకుడు ప్రకాష్ మాట్లాడుతూ ఓటుపై యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోలేటిలో బాస్కెట్ బాల్ పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

(డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ) 90వ వార్షిక క్రీడాపోటీల్లో భాగంగా గోలేటిలోని శ్రీ భీమన్న క్రీడామైదానంలో శనివారం బాస్కెట్‌బాల్ డిపార్టుమెంట్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఖైరిగూడ పీఓ జట్టు, ఎస్ఓటు జీఎం జట్టు గెలుపొందారని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫారెస్టు అధికారి నవీన్ హాజరై పోటీలను వీక్షించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మురహరిరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రంథ పఠనం

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని జశ్వంత్ బుద్ధవిహార్‌లో గ్రంథపఠనం 90వ రోజు శనివారం కొనసాగుతుంది. ప్రతిరోజు జశ్వంత్ బుద్ధవిహార్‌లో గ్రంథపఠనం మూడు నెలల పాటు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు విజయ్ తెలిపారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులలో, జీఎం కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను శనివారం అధికారులు ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో పదవి విరమణ పొందిన సమ్మయ్యను ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్ రఘుకుమార్, ఎస్ఆర్పీ 3,3ఏ గనిలో రావుల రాయలింగును డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, ఆర్కే న్యూటెక్‌లో గని మేనేజర్ స్వామి రాజు, ఆర్కే-5 గనిలో పదవి విరమణ పొందిన సుధాకర్, రాజయ్యను మేనేజర్ అబ్దుల్ ఖాదీర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆఫీస్ అటెండెంట్‌గా పనిచేసి ఈరోజు పదవీ విరమణ పొందిన శ్రీ సమ్మయ్యను, ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్ కె రఘుకుమార్ ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ తర్వాత ఉద్యోగులు తదుపరి జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గనుల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-జైపూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీపీ జాడి ఏసయ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టిన కార్మికులకు శనివారం మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు రూ. 2వేల చొప్పున వేతనం చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. జీఓ నెం.8 ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు బాకిపడిన బకాయిలతో పాటు ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న బోజన కార్మికులకు వంట సామాగ్రి, సబ్సీడీపై గ్యాస్ సిలిండర్, కాటన్ బట్టలతో కూడిన యునిఫామ్, ప్రమాధ భీమా సౌకర్యం కల్పించాలన్నారు. షరతులు లేకుండా బ్యాంకు రుణాలు, కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం, జైపూర్ మండలాల పరిధిలో గల వివిధ గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్

నవతెలంగాణ-కాసిపేట

గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతున్న వైద్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకెరవి ఆరోపించారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంట్లో జ్వర బాదితులున్నారన్నారు. గత నెల రోజులుగా మంచిర్యాల జిల్లాలో డెంగ్యూ మలేరియ, టైఫాయిడ్, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ఇప్పటి వరకు వైద్య శాఖ అధికారులు ఏ గ్రామంలో కూడా వైద్య శిబిరాలు నిర్వహించలేదన్నారు. వైద్యం అందక కాసిపేట మండలంలో ఇద్దరు మరణించారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇంకేంత మంది చనిపోతే వైద్య శిబిరాలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య సేవలను అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం జిల్లాకు వస్తున్న మంత్రి కేటీఆర్ జిల్లాలో నెలకొన్న అనారోగ్య సమస్యలపై స్పందించి ప్రజలను కాపాడడం కోసం చర్యలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సిడాం జంగుబాయి, నాయక్‌పోడ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, జాడి మల్లేష్, దుర్గం రాజబాబు, తిరుపతి, బుచ్చమ్మ వెంకటి, శంకర చారి పాల్గొన్నారు.

భీమారం : జిల్లా వ్యాప్తంగా విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ(ఎం) నాయకుడు రాతిపల్లి నాగేష్ అన్నారు. శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ విశ్వాంబర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలు వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికారం



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

ఎలా చేజిక్కించుకోవాలనే ఆలోచన తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందులపై పట్టింపులేని తనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత నెల రోజులుగా గ్రామాల్లో విషజ్వరాలు విజృంభిస్తుంటే ప్రభుత్వ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. దీంతో ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న పేదల నుంచి అధిక మొత్తంలో డబ్బులు దండుకొంటున్నారని అవేధన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ద్వార పారిశుధ్యం పనులను పకడ్బందీగా నిర్వహించి, కాలనీలలోని నాలీల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించి, బ్లీచింగ్ పౌడర్, దోమల నియంత్రణకు పిచికారీలు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తుమ్మ రేణుక, ఎనుకుల రమ్య, సీడం సమ్మక్క, లస్మయ్య కిష్టయ్య, సురేష్, సత్తక్క, స్వర్ణలత, రామక్కా పాల్గొన్నారు

జన్నారం : మండలంలోని అన్ని గ్రామాలలో వైరల్ జ్వరాల విజృంభిస్తున్న తరుణంలో నివారణకు హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు కోరారు. శనివారం తహసీల్దార్ వనజా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామాలలో నిరుపేదలు జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే.బుచ్చయ్య కొండ గొర్ల లింగన్న పోతు విజయ అశోక్ పాల్గొన్నారు.

వేమనపల్లి : గ్రామాల్లో ప్రభలుతున్న సీజనల్ వ్యాధులను నియంత్రించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాగాల రాజన్న, ఎర్మ పున్నమ్ అన్నారు. శనివారం టీఏజీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో విష జ్వరాలు విజృంభిస్తున్న నివారణకు ఎలాంటి చర్యలను చేపట్టడం లేదని, గ్రామంలో పారిశుధ్య నిర్వాహణ లోపించిందని ఆరోపించారు. ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు వైద్యం అందడంలేదని, అత్యధిక మంది ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సదుపాయాలు కూడా లేవన్నారు. ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బంది కానీ, వైద్య పరికరాలు గాని సరిగ్గా లేవన్నారు. పేదలకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వం అశ్రద్ధ చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యంపై నమ్మకం వచ్చేలా వైద్యం అందించి పేద ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. వెంటనే అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి రోగులందరికీ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మర్మల మల్లేశ్వరి, శంకర్, తిరుపతి, జయ, ఉంద్రాళ్ల ఎల్లయ్య, రామయ్య పాల్గొన్నారు.



భీమారంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ(ఎం) నాయకులు



వేమనపల్లిలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న టీఏజీఎస్ నాయకులు



జన్నారంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

కుల, మతాలకతీతంగా పూలే స్పూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-జన్నారం

కుల, మతాలకతీతంగా జ్యోతిభాపూలే, సావిత్రిబాయి పూలేల స్పూరితో ముందుకు సాగాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ అన్నారు. శనివారం మండలంలోని చింతగూడ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో కుల, మతం విద్వేషాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో కుల వ్యవస్థ, అంటరానితనానికి వ్యతిరేకంగా 150 ఏండ్ల క్రితమే జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పోరాడారని తెలిపారు. ఆనాటి కరుడుగట్టిన మనువాద వ్యవస్థలో ధైర్యంగా నిలబడి పోరాడడం ఎంతో గొప్ప విషయమన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. నేటి సమాజంలో కులం పేరుతో అంటరానితనం జరుగుతునే ఉందన్నారు. కుల నిర్మూలన కావాలని కమ్యూనిస్టు ఉద్యమాలు సాగుతున్న మార్పు రావడం లేదన్నారు. జ్యోతిబాపూలే సత్యశోధన, సమాజ కృషిని ముందుకు తీసుకుపోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్యను ప్రభుత్వం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటికొండ రమాదేవి, పార్టీ మాజీ సర్పంచ్ పురం శెట్టి బాపు, జిల్లా నాయకులు ఉప్పులేటి సురేష్, బొమ్మినేని లక్ష్మణ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లేష్, దుర్గం మున్నయ్య పాల్గొన్నారు.

సమానత్వ భావనను పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-తాండూర్

ప్రభుత్వం దృష్టిలో ప్రజలంతా సమానమేని, కలిసిమెలిసి జీవించాలని తహసీల్దార్ రోహిత్ అన్నారు. శనివారం ద్వారకాపురి పంచాయతీ పరిధిలోని కత్తర్ల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కలిసిమెలిసి జీవిస్తూ సోదరా భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, బాధ్యతలు పౌరులందరికీ వర్తిస్తాయన్నారు. సమాజంలో జాతి, కుల వర్గ భేదాలు లేకుండా జీవించాలన్నారు. కులం, మతం పేరుతో ఒక వర్గం మరో వర్గం పట్ల అణచివేత ధోరణి అవలంబిస్తే న్యాయపరంగా శిక్షకు అర్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ మురళీధర్ రావు, కార్యదర్శి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-మందమర్రి

వివేకవర్ధిని డిగ్రీ పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం స్థానిక సాయి మిత్ర గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని అది నెరవేర్చుకునే పట్టుదలతో కృషి చేయాలన్నారు. అందుకు కళాశాల యాజమాన్యం ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డా చంద్రమోహన్‌గౌడ్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల క్రితం స్వర్గీయ గోనె హన్మంతరావు ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యం తో స్థాపించబడిన విద్యా వ్యవస్థ అని గుర్తుచేశారు. వారి ఆశయాలకు అనుగుణంగానే ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని తెలిపారు., విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించే విధంగా తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు. డిగ్రీ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ మెమోంటాలను ప్రదానం చేసారు. అధ్యాపకులు షరీనా, తిరుపతి, చారి, చిరంజీవి, తాజ్, శ్రీలేఖ, విశ్వజ, శ్రీనివాస్, రాజేష్, సమీర్, భారత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మందమర్రి ఏరియాలో 91 శాతం బొగ్గు ఉత్పత్తి

నవతెలంగాణ-మందమర్రి

ఏరియాలో సెప్టెంబర్ నెలలో 91శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ తెలిపారు. మందమర్రి జీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియా మొత్తంగా 91 శాతం ఉత్పత్తితో 2.97 లక్షల టన్నులు బొగ్గును వెలికితీసామని తెలిపారు. ఆర్కే ఓసి 136 శాతం, కెకె-5 79. కెకె ఓసి 79, కాసిపేట 55, శాంతిఖని 50, కాసిపేట 2- 32 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. రైలు మార్గం ద్వారా 52 రేకులలో 2.01లక్షల టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 0.13లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగిందని వివరించారు. ఆర్కే ఓసి, కెకె ఓసి ద్వారా 22.09 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించామని తెలిపారు. సంక్షేమం గురించి వివరిస్తూ కారుణ్య నియామకాలు, మెడికల్ అన్ఫిట్ పద్ధతిలో 13మందికి ఉద్యోగ నియామక పత్రాలు, సీనియారిటి తరపున 12క్వార్టర్లను



విలేకరులతో మాట్లాడుతున్న జీఎం మనోహర్

కేటాయించామని, సిఎంపిఎఫ్ 24, గ్రాట్యుటి 20, పెన్షన్ 15, సీపీఆర్ఎంఎస్ కార్డ్స్ 72 అందచేశామని, ఇవే కాకుండా వివిధ రకాల కేటగిరీ ప్రమోషన్లు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ రవీందర్, డీజీఎం ఐఈడీ రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, డీవై జీఎం ఎఫ్ అండ్ ఎకే ప్రసాద్, డీవైపీఎం మైత్రేయ బందు, ఏరియా హాస్పిటల్ డివైసీఎంఓ ఉష పాల్గొన్నారు.

మందమర్రి మున్సిపల్ ఎన్నికల హామీ ఏమైనట్లు..?

నవతెలంగాణ-జైపూర్

గతంలో మందమర్రి మున్సిపల్ ఎన్నికలను నిర్వహిస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చకుండా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటనకు ఏ హక్కుతో వస్తున్నారని తెలంగాణ వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు తుంగపిండి సాయికుమార్ ప్రశ్నించారు. శనివారం పెగడపల్లి గ్రామంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మట్లాడుతూ మందమర్రి మున్సిపాల్టీకి ఎన్నికలు జరిపిస్తామని ఒకటికి రెండు సార్లు హామీ ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు నిర్వహించకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అంతే కుండా ఓపన్‌కాస్ట్ గనలు ఉండవని అండర్ గ్రౌండ్ మైన్స్ ఏర్పాటు చేస్తామని, ఓసీ గనులకు ప్రాధాన్యత ఇస్తున్న తీరు



కార్మిక లోకం గుర్తిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో శ్రావన్‌పల్లి బొగ్గు గనులు, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ బృతి హామీలు ఎటుపోయాయని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని, అవసరమైన మేరకు కొత్త మండలాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని నాయకులు పర్యటనల పేరుతో మరో మారు మాయమాటలు చెప్పడానికి సిద్ధపడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకుల మందమర్రి పట్టణ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీవైస్సార్ పార్టీ భీమారం మండల మహిళా అధ్యక్షురాలు సునిత, పద్మ, సుజాత, మాధవి, విజయ పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై దృష్టి సారించాలి



నవతెలంగాణ-తాండూర్

వాణిజ్య పంటల సరళిలో ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులు దృష్టి సారించాలని ఉద్యానవన శాఖ అధికారి సుప్రజ అన్నారు. శనివారం తాండూర్, గంపలపల్లి, మాదారం గ్రామాల్లోని ఆయిల్ పామ్ తోటల సాగుని సందర్శించి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేల రైతులకు మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. బిందు సేద్యం పరికరాలను సబ్సిడీపై అందిస్తుందన్నారు. అంతర పంటలుగా పత్తి, కూరగాయల సాగు చేయవచ్చునని తెలిపారు. ఒకసారి నాటిన ఆయిల్ పాము తోటలు 20 సంవత్సరాల పాటు ఆదాయాన్ని అందిస్తాయన్నారు. ప్రభుత్వం మార్కెట్ సౌకర్యం, మద్దతు ధర కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సొంతింటి హామీపై కేటీఆర్ స్పందించాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన సొంతింటి హామీపై రామకృష్ణాపూర్, మందమర్రి పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్ స్పందించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు సైతం అసెంబ్లీలో సింగరేణి కార్మికులకు సొంతింటి కలను నెరవేర్చాలని ఎవరి క్వార్టర్ వారికే కేటాయించాలని, క్వార్టర్ లేని కార్మికులకు 250 గజాల స్థలం ఇవ్వాలని ఖాళీ క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని తదితర సమస్యలపై ప్రస్తవించాలని వినతిపత్రం అందించామన్నారు. ఇంతవరకు అసెంబ్లీలో మాట్లాడలేదని మండిపడ్డారు. మందమర్రి ఏరియాకు భవిష్యత్తు ఉండాలంటే కేకే-6 శ్రావణపల్లి గనులను సింగరేణికే కేటాయించేలా ప్రభుత్వం తరపున హామీ ఇచ్చి మందమర్రి ఏరియాకు భవిష్యత్తుపై భరోసా కల్పించాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి కార్మికులకు ఇప్పటి వరకు మున్సిపాలిటీ ప్రకారం ఇంటికిరాయి రాక ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయంలో యాజమాన్యాన్ని ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, సీనియర్ నాయకులు ఆలవాల సంజీవ్, జోరుక వెంకటేష్, సంకే వెంకటేష్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా వర్మి కంపోస్టు ఫిట్‌లు

నవతెలంగాణ-తాండూర్

పంచాయితీలలో వర్మి కంపోస్టు తయారుచేసి మొక్కల అందించడం ద్వారా ఎరువుల ఖర్చు లేకుండా మొక్కల పెంపకం చేపట్టవచ్చునే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కంపోస్ట్ ఫిట్‌లు నిరుపయోగంగా మారాయి. గ్రామపంచాయతీలలో తడి చెత్త సేకరించి వాన పాములు కలిగిన కాంపోస్ట్ ఫీట్‌లో వేయడం ద్వారా వర్మీ కంపోస్ట్ తయారవుతుంది. వర్మీ కంపోస్టు మొక్కలకు అందించడం ద్వారా రసాయన ఎరువులతో సరి సమానంగా పనిచేసి ఏపుగా పెరుగుతాయి. గ్రామపంచాయతీలలో వర్మి కంపోస్టు తయారు చేసి నర్సరీల్లో అవెన్యూ ప్లాంటేషన్లలో వాడడం ద్వారా గ్రామస్థాయిలో సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన కలుగుతుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామపంచాయతీలో వర్మీ కంపోస్ట్ పిట్లను ఏర్పాటు చేసింది. పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వర్మీ కంపోస్ట్ ఫీట్‌లు నిరుపయోగమయ్యాయి.

లక్ష్యం నీరుగారుతోంది

మండలంలో 15 గ్రామపంచాయతీలలో ఒక్కరి



ద్దరు తప్ప ఏ పంచాయితీలలో పూర్తిస్థాయిలో వర్మీ కంపోస్ట్ తయారు కావడం లేదు. గ్రామపంచాయతీలలో ఎంపీఓ, ఎంపీడీఓ, డివిజనల్ స్థాయి అధికారులు పర్యవేక్షణ సమయంలో పంచాయితీ అధికారులకు సూచనలు చేస్తున్నప్పటికీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో ఏ ఒక్క పంచాయతీలోని వర్మీ కంపోస్ట్ పిట్లలో వానపాములు బ్రతికి లేవు. వర్మీ కంపోస్ట్ తయారుచేసి అమ్మకం ద్వారా పంచాయితీలకు అదనపు ఆదాయం వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్న సంకల్పం కలగానే మిగిలిపోయింది. కంపోస్ట్ ఫీట్లు వినియోగం లేకపోవడంతో వాటికి వెచ్చించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మందమర్రి



ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆశావర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన శనివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, జాబ్ కార్డు విడుదల చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్ లాంటి సౌకర్యాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫా, ఆశా వర్కర్ల అధ్యక్షురాలు తాటికొండ కవిత, లక్ష్మి, సభిత, గీత, వాసాల సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు, పట్టణ మహిళ ఇన్‌చార్జి జయ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
5
ఆదివారం | అక్టోబర్ 01, 2023 | www.navatelangana.com

అంగన్‌వాడీలను ప్రభుత్వం పట్టించుకోవాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఉద్యోగులు ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం దుకాణాల్లో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, రాబోయే కాలంలో ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విమల, జ్యోతి, శాంత పాల్గొన్నారు.

బాల్క సుమన్‌ను కలిసిన ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు

నవతెలంగాణ-తాండూర్



సమస్యలను పరిష్కరించాలని ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శనివారం ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను కలిశారు. వినతిపత్రం అందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న తమకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, కనీస వేతనం అమలు చేయాలని విన్నవించారు. ఇందులో తెలంగాణ ఈ- పంచాయతీ టెక్నికల్ వింగ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దాసరి నరేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అక్కెపల్లి కుమార స్వామి, జిల్లా అధ్యక్షులు సొడాయి రాకేష్, శ్రీలత, మహేశ్వర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పిడుగు పాటుతో రైతు మృతి

నవతెలంగాణ-కౌటాల



పిడుగు పాటుతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని ముత్యంపేట్‌లో జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. దోని సత్తయ్య(35) పొలంలో పురుగుమందు పిచికారి చేయడానికి వెళ్లాడు. పనులు పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడింది. గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీంకులు అక్కడికి చేరుకొని విలపించిన తీరు కంటతడి పెట్టించింది. మృతునికి భార్య గంగుబాయి, ఇద్దరు కుమారులున్నారు.

బీఎస్పీ నుంచి గెలిచి పార్టీ మారి విమర్శలా? : సిడాం గణపతి



నవతెలంగాణ-కౌటాల

బీఎస్పీ నుంచి గెలిచిన మంత్రి ఐకేరెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప అధికారం కోసం ఇతర పార్టీలో చేరి ఇప్పుడు బీఎస్పీని విమర్శించడం వారి అవివేకానికి నిదర్శమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఐకేరెడ్డి, ఎమ్మెల్యే కొనప్పల వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో లేని బీఎస్పీ తెలంగాణలో ఏం చేస్తుందని చెప్పడం సరికాదన్నారు. బీఎస్పీ నుంచే పోటీ చేసి గెలిచినప్పుడు ఈ విషయం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. బీఎస్పీపై అనుచిత వాఖ్యలు చేసే ముందు తాము ఎక్కడి నుంచి వచ్చారో ఆలోచించాలని హితవు పలికారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి రాంటెంకి నవీన్, నియోజకవర్గ అధ్యక్షుడు కొండ రాంప్రసాద్, మండల అధ్యక్షుడు దుర్గం వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు ఆనంద్, మండల కోశాధికారి దుర్గం సందీప్, కార్యకర్తలు చారి గోవిందరావు, మజి సర్పంచ్ బురస్స నాగయ్య, దుర్గం యశ్వంత్ పాల్గొన్నారు.

కనీస మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్

2023-24 సంవత్సరానికి పత్తి పంటకు సీసీఐ ద్వారా కనీస మద్దతు ధర 7,020 అందిస్తున్నామని, రైతులు సీసీఐకే పత్తిని విక్రయించాలని మార్కెటింగ్ అధికారి గజానంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీసీఐకి విక్రయించే రైతులు తప్పని సరిగా ఆధార్‌ను తమ అకౌంట్‌ను లింక్ చేసుకోవాలన్నారు. ఈ సారి కేంద్రం ఆధార్ తప్పని సరి చేసిందన్నారు.కొనుగోలు కేంద్రంలో కావాల్సిన ఏర్పాట్లు చేశామన్నారు. ఎలాంటి ఇబ్బందులున్న కేంద్రంలోని అధికారులను సంప్రదించాలని సూచించారు.

పూలాజీ బాబా ఆలయానికి రూ.2కోట్ల నిధులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జైనూరు మండలంలోని పాట్నాపూర్‌లోగల పూలాజీ బాబా ఆలయానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు రావడంతో ఎమ్మెల్యే ఆత్రం సక్కు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 60 పెర్సాపేన్ ఆలయాలకు రూ. 6 కోట్లు, పాట్నాపూర్ పూలాజీ బాబా ఆలయానికి రూ.2 కోట్లు, కొత్తపెల్లి దీక్ష భూమికి రూ.2 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

శిలాఫలకంపై పేరు లేక వైస్ ఎంపీపీ అసంతృప్తి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మండలంలో వివిధ పనుల శంఖుస్థాపనలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ అసంతృప్తికి లొనయ్యారు. ఈ విషయంలో ప్రొటోకాల్ పాటించలేదని, సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బొర్కాడె హేమంత్ సహదేవరావ్‌కు వినతిపత్రం అందించారు. శనివారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కలెక్టర్ బొర్కాడె హేమంత్ సహదేవరావు ఆధ్వర్యంలో జంబుగ, పెద్దబండ రోడ్డుపై వంతెన ప్రారంభోత్సవం చేశారు. కాగా శిలాఫలకంపై వైస్ ఎంపీపీ పేరు లేదు. శిలాఫలకంపై ఎంపీటీసీ, సర్పంచ్‌ల పేర్లు వచ్చినప్పుడు తన పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. పేర్లు పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, దీంతో ప్రజల చేత ఎన్నికైన తమకు అగౌరవ పరిచేవిధంగా అధికారులు వ్యవహరించారని మండిపడ్డారు. దీనికిబాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు వైస్ ఎంపీపీ సత్యనారాయణ తెలిపారు.

హైదరాబాదుకు తరలి వెళ్లినఆర్యవైశ్యులు



నవతెలంగాణ-జన్నారం

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు ఎదుట చేపట్టే దీక్షకు మండలంలోని ఆర్యవైశ్యులు శనివారం తరళి వెల్లారు. నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో చేపట్టిన దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు సర్పంచ్ జగ్గు ఉమేష్, శీలం శేఖర్, గోలి చందు, జక్కు రమేష్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్

నవతెలంగాణ-నస్పూర్

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో రూ. 1 కోటి వ్యయంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. అర్హత గల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. సొసైటీ పేరిట ఖమ్మం, వరంగల్, హుజురాబాద్ జిల్లాలో ఇచ్చిన విధంగా ఏ ఇబ్బంది లేకుండా మొదటి అడుగు వేస్తున్నామన్నారు. మండల స్థాయి విలేకరులు ఆయా మండలాలలో తహసీల్దార్ల సమన్వయంతో స్థల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపించాలని, వీటిని సీసీఎల్ఏకు పంపించడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి అధికారికగా జర్నలిస్టులకు నిబంధనల మేరకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. నిత్యం వార్తలతో సతమతమయ్యే జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమైనదని, మారుమూల ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను తెరపైకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా అడుగు వేయడంలో అధికార యంత్రాంగానికి ఎంతో సహకరిస్తున్నారన్నారు. ప్రతి నిత్యం ఉదయం నుండి రాత్రి వరకు వారి పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యల వివరాలు సేకరించి ప్రజలకు చేరవేయడంలో అహర్నిశలు కృషి చేస్తారని, ఇలాంటి జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటు, ఇండ్ల స్థలాల కేటాయింపు కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత గల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి వై. సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో 89 శాతం ఉత్పత్తి

- ఇన్‌చార్జి జీఎం రఘుకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి జీఎం రఘుకుమార్

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో భూగర్భ, ఉపరితల గనుల్లో సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన ఉత్పత్తిలో 89 శాతం సాధించామని ఇన్‌చార్జి జీఎం రఘుకుమార్ తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్‌కు గాను 4,45,500 టన్నుల ఉత్పత్తి లక్ష్యం కాగా అందులో 3,96,722 సాధించి 89 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. భూగర్భగనుల్లో 96శాతం, ఉపరితల గనుల్లో 86శాతం సాధించినట్లు పేర్కొన్నారు. వర్షాకాల ప్రభావారీత్యా ఉత్పత్తి శాతం తగ్గిందని, రానున్న రోజుల్లో వార్షిక ఉత్పత్తిని చేరుకుంటామన్నారు. కారుణ్య నియామకలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటివరకు 3442 మందికి ఉద్యోగాలు కల్పించామని, సెప్టెంబర్ నెలలో 41 మందికి ఉద్యోగ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటివరకు గైర్హాజరు కార్మికులకు 600 మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు, డిస్పెన్సరీలలో కొత్త ఈసీజీ మిషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆర్కే న్యూటెక్ గనిలో రెన్యూవల్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ అక్టోబర్ 4న ప్రగతి స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ నెలలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 1454 మందికి ప్రమోషన్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అరవింద రావు, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ పీఓ కాంతారావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి హెచ్చరించారు. కలెక్టరేట్ ఎదుట కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా మధ్యాహ్నం భోజన కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే పెరిగిన వేతనాల చెల్లింపుకు బడ్జెట్, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూకి అదనపు బడ్జెట్ కేటాయించాలి లేదా పాత మెనూనే కొనసాగించాలన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని, గ్యాస్‌కు ప్రభుత్వమే పూర్తి సబ్సిడీ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు అందించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని సూచించారు. కార్మికులకు ప్రమాద బీమాతో పాటు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కారించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు ప్రణీత, రాధ, వెంకటేష్ పాల్గొన్నారు.

తాండూర్ : సమస్యల పరిష్కరం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె బాటపట్టారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అంగన్‌వాడీ, ఆశా కార్యాకర్తలతో పాటు వీరు కూడా సమ్మె చేపట్టి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం వారు వంటవర్పు చేసి నిరసన తెలిపారు. గత 20 రోజులుగా అంగన్‌వాడీలు, ఆరు రోజులుగా ఆశా కార్యకర్తలు సమ్మె చేస్తున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట శిబిరాన్ని ఏర్పాటు చేసి సమ్మెలో కూర్చున్నారు.

3న చలో నిర్మల్ సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



చట్టసభలో వాటా సాధనకు ఈనెల 3న నిర్మల్ పట్టణంలో చేపట్టిన సభను విజయవంతం చేయాలని మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ కోరారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొంద్ర మనోహర్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి మోకు దెబ్బ గౌడ జనగర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పార్టీలు గౌడలకు పది సీట్లు కేటాయించాలన్నారు. హైదరాబాదులోని నీరాకేఫ్‌ను ప్రభుత్వం కాంట్రాక్టర్లకు అప్పగించడానికి టెండర్లను పిలవడం దుర్మార్గమైన చర్య అన్నారు. దాన్ని గౌడ సొసైటీకి మాత్రమే ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం గౌడల ఐక్యత చాటేందుకు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జువాజీ అనిల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధి మార్క శంకర్ గౌడ్, తెలంగాణ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నగునూరి నీరజ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొంద్ర అరుణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామగోని నీలాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అన్నపూర్ణ మురళి గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన అధ్యక్షులు దేవరకొండ సంతోష్ గౌడ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, నాయకులు సంజీవ్ గౌడ్, ప్రసాద్ గౌడ్, కిష్టాగౌడ్, తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో అమృత్ కలశ యాత్ర

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీలోని సోమగూడెం కొత్త కాలనీలో శనివారం తపాలా శాఖ ఆధ్వర్యంలో అమరుల త్యాగాలకు గుర్తుగా మేరా మిట్టి, మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆట్టహాసంగా మట్టి కా నమన్ వీరోన్ కా వందన్, అమృత్ కలశ యాత్ర గ్రామంలో చేపట్టి మట్టిని సేకరించారు. సేకరించిన మట్టిని దేశ రాజదానిలో నిర్మించబోయే నేషనల్ వార్ మెమోరియల్ దగ్గరిలలో అమూత వొంగవన్ గార్డెన్‌ను పంపనున్నట్లు పోస్టల్ అధికారి సిరికొండ సతీశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల కృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబపాలన, నిరంకుశత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జడ్పీటీసీ నేరేటి రేఖ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ నేరేటి సత్యనారాయణ బీజేపీలో చేరారు. వీరికితో పాటు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జర్పుల మోహన్ నాయక్, మండలానికి చెందిన 200 మంది క్రియాశీలక బీఆర్ఎస్ కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, రాష్ట్ర ఎన్నికల కమిటీ అధ్యక్షుడు ఈటెల రాజేందర్, ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి, మాజీ మంత్రులు చుక్కరంజన్‌దాస్ మండల బీజేపీ అధ్యక్షుడు శంకర్, బెజ్జూర్ మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు అశోక్ ఆర్య గురూజీ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మందమర్రి

అనారోగ్యంతో మరణించిన పేరాల శ్రీనివాస్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఓదెలు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. యాపల్ ప్రాంత నివాసి టీ కొట్టు నడుపుతున్న పేరాల శ్రీనివాస్ ఈ నెల 22న అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి దశదిన కర్మ కార్యక్రమ నిర్వహణ ఖర్చులకు రూ.10,000 నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం నరేష్, ఎండీ ఇబ్రహీం, వనం నర్సయ్య, రజాక్, శ్రీధర్, మంకయ్య, శ్రీనివాస్, ఓదెలు, బాబర్, నర్సయ్య, కొమురయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

నవతెలంగాణ-దిలావర్‌పూర్



వినాయక చవితి నిమజ్జనం ఊరేగింపులో శనివారం అపశృతి చోటు చేసుకుంది. డీజే ముందు ఉట్నూరు మణికంఠగౌడ్(25) డ్యాన్స్ చేసి ఇంటికి వెళ్తూ మార్గ మధ్యలో కుప్పకూలాడు. గమనించిన స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో తరలిస్తుండగా యువకుడు మరణించాడు. గుండెపోటు రావడంతోనే మరణించినట్లు వైద్యులు చెబుతున్నారు. సవ్యంగా జరుపుకుంటున్న గణేష్ నిమజ్జనంలో యువకుని మరణంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఉరేసుకొని కాంట్రాక్ట్ కార్మికుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నస్పూర్



ఉరేసుకొని కాంట్రాక్ట్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీరాంపూర్ ఓసీసీలోని సీఆర్ఆర్ కంపెనీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం తుమ్మల పెనుబాడు గ్రామానికి చెందిన దొంతగాని వీరస్వామి గౌడ్(50) 20 సంవత్సరాలుగా శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రైవేటు కంపెనీలో షావల్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. పది నెలలుగా సీఆర్ఆర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. రెండు రోజుల క్రితం వీరస్వామిని విధుల నుంచి తొలగించడంతో మనస్థాపానికి గురై శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో చెట్టుకు బ్లాస్టింగ్ వైర్‌తో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని కుటుంబానికి 8.20 లక్షలు చెల్లిందుకు అంగికరించింది. ఇదిలా ఉంటే శ్రీరాంపూర్ ఓసీసీలోని ఓబీసీ ఆర్ఆర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న వీరస్వామి అధికారుల వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, బ్రాంచ్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్ ఆరోపించారు. ఓసీసీలో కోట్ల కుంభకోణం జరిగినప్పుడు స్పందించని అధికారులు, కాంట్రాక్ట్ ఉద్యోగి ఇంటి అవసరాలకు చిన్నచిన్న వస్తువులను తీసుకెళ్లడాన్ని పరిగణలోకి తీసుకొని ఉద్యోగం నుంచి తొలగించడం సరికాదన్నారు. ఈ కారణంతోనే ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడని, అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక



నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎంపీపీ రొడ్డ లక్ష్మీ అధ్యక్షతన ఈజీఎస్ 13వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 31 మార్చి 2021 నుంచి 31 మార్చి 2023 వరకు 837 పనులకు ఖర్చు చేసిన రూ.6,82,33,354లపై నిధులను, పనుల వివరాలపై ఈజీఎస్ సిబ్బంది ప్రజావేదికలో వివరించారు. దీనికి గాను తనిఖీ బృందం సభ్యులు ఆయా గ్రామాల్లో చేసిన పనుల వివరాలను తెలిపారు. ఈ మేరకు ఈజీఎస్ సిబ్బందికి రూ.21 వేల పెనాల్టీ వేయగా రూ.10,734 రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా విజిలెన్స్ అధికారి సురేశ్, క్వాలీటీ కంట్రోల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ ఎంఏ అలీం, ఏపీఓ నవీన్ కుమార్, ఎంపీఓ నాగరాజు, ఎస్ఆర్పీ భగవంత్ రావు, ఎస్ఎం నరేందర్ పాల్గొన్నారు.

ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ముస్లీం యూత్ ఆధ్వర్యంలో సిర్పూర్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, కొబ్బరి బోండాలను డాక్టర్ జోగేందర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోదనలను ప్రతి ఒక్కరు పాటించాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని, పేదరికంలో ఉన్న వారిని, ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇఫ్తత్ హుస్సేన్, ఆసిఫ్, ఆరీఫ్, అస్మల్ ఖాన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని ఇప్పలగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కనక దేవాజీ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తను ఉన్ననే భరోసా కల్పించేల రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు కోంద్ర జగ్గాగౌడ్, జడ్పీటీసీ పంద్రం పుష్పలత, మండల కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిడెం సకారాం, ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ డోకె వెంకన్న పాల్గొన్నారు.

జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ పొడిగింపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో శాంతి భద్రతలు, ప్రశాంతతను పెంపొందించేందుకు సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ యాక్ట్ 1861 అమల్లో ఉంటుందని జిల్లా అదనపు ఎస్పీ అచ్యేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించరాదన్నారు. నిషేదిత ఆయుధాలు, ప్రేలుడు పదార్థలు, నేరాలను ఉసిగోలిపే ఆయుధాలు వాడవద్దన్నారు. జిల్లాలో 30 యాక్ట్ అమల్లో ఉన్నందున ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని, నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు, మిలిటరీ అధికారులకు, హోం గార్డ్స్, అంత్యక్రియ ఊరేగింపులకు ఈ నిబంధనలు వర్తించవని తెలిపారు.